
# పాఠం 15





## ఒక్క బోధనాంశం

***యేసు రక్తబలి మనల్ని రక్షిస్తుంది***

యేసు రక్తబలి మనల్ని రక్షిస్తుంది

## బైబిలు కథ

***యేసు రక్తబలి మనల్ని రక్షిస్తుంది అని బోధించే కథను ఉపయోగించండి***

**శుభవార్త కథాపుస్తకం ఆరు.** 22-34 పేజీలు. *యేసు రక్షిస్తాడు.*

పిల్లలకు *శుభవార్త కథాపుస్తకం ఆరు*లోని చిత్రాలను చూపిస్తూ, వారికోసం 22-34 పేజీలలోని కథను చదవండి.

పిల్లల్ని కథకు సంబంధించిన ప్రశ్నలు అడగండి. ఒక పిల్లవాడు తప్పు జవాబును ఇస్తే, మంచిగా ప్రయత్నించావు, అయితే ఆ జవాబుకోసం కాదు నేను చూస్తున్నది అని ప్రోత్సహించండి. ఒక పిల్లవాడు సరైన జవాబును ఇస్తే, ఔను! బాగా చెప్పావు! అని చెప్పండి. ఒక పిల్లవాడు సరైన జవాబు చెప్పేవరకూ మీరు అదే ప్రశ్నను అడుగుతూ ఉండండి.

మీరు అడగదగిన కొన్ని ప్రశ్నలు ఇక్కడ ఉన్నాయి.

**రక్తబలిగా యేసు తన జీవితాన్ని అర్పించటానికి కొన్ని కారణాలు ఏమిటి?**


మనం చేసిన చెడ్డపనులన్నిటి కోసం.
మన శిక్షను తీసుకొనటానికి.
చీకటిని తీసివేయటానికి.
మనల్ని ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించటానికి.
ఎందుకంటే, ఆయన మనలను ప్రేమిస్తున్నాడు.

**యేసు ఎలా చనిపోయాడు?**
యేసు మేకులతో ఒక సిలువకు కొట్టబడ్డాడు.


**యేసును పాతిపెట్టిన సమాధి ఎందుకు ఖాళీగా ఉంది?** యేసు జీవిస్తున్నాడు!

**యేసు తన అనుచరులకు ఏమి చేయమని చెప్పాడు?**
వెళ్లి, అన్నిచోట్లలోని ప్రజలందరికి యేసు మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు, మిమ్మల్ని ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించటానికి యేసు చనిపోయాడు అయితే, సజీవుడై ఉన్నాడు! అనే శుభవార్తను చెప్పండి.

# పాఠం 15



## అభినయ పాట





***యేసు రక్తబలి మనల్ని రక్షిస్తుంది అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***

సిల్వలో నాకై కార్చెను యేసు రక్తము (x2)
నన్ను రక్షించెను యేసు రక్తము (x2)
యేసు రక్తము ప్రభు యేసు రక్తము
అమూల్యమైన రక్తము యేసు రక్తము (x2)
సిల్వలో నాకై కార్చెను యేసు రక్తము




నా హృదయమంత కడుగును యేసు రక్తము (x2)
చీకటినంత తొలగించును యేసు రక్తము (x2)
యేసు రక్తము ప్రభు యేసు రక్తము
అమూల్యమైన రక్తము యేసు రక్తము (x2)
సిల్వలో నాకై కార్చెను యేసు రక్తము.




## లక్ష్యపాఠం

***యేసు రక్తబలి మనల్ని రక్షిస్తుంది అని బోధించే లక్ష్యపాఠాన్ని ఉపయోగించండి***

ఉడకబెట్టిన కోడిగుడ్డును దాని పెంకుతో ఉంచండి. బాగా ఉడికి ఉండాలి. ఆ కోడిగుడ్డు పెంకు చాలా గట్టిగా ఉన్నట్లు పిల్లలకు అనిపించాలి.

**మొదటి పురుషుడు మరియు స్త్రీ చేసిన తప్పు ఏమిటో నాకు ఎవరు చెప్పగలరు?**

యేసు రక్తబలి
మనల్ని
రక్షిస్తుంది

పిల్లలు జవాబు చెబుతున్నప్పుడే సరైన జవాబుల్ని కోడిగుడ్డుమీద ఒక శాశ్వతంగా నిలిచిపోయే సిరా పెన్నుతో రాయండి. వాటిని ఒక దాని పైన ఒకటి అని రాయండి. తద్వారా గుడ్డు మురికిగా కనబడటం ప్రారంభిస్తుంది.

**జవాబులు:** సృష్టికర్తయైన దేవుని మాటను మొదటి పురుషుడు మరియు స్త్రీ వినలేదు. మొదటి పురుషుడు మరియు స్త్రీ చెడ్డ ఆత్మ మాట విన్నారు. సృష్టికర్తయైన దేవుడు చేయకూడదని చెప్పినదాన్ని మొదటి పురుషుడు మరియు స్త్రీ చేశారు.

# పాఠం 15

**వివరించండి:** ఈ గుడ్డు సృష్టికర్తయైన దేవుడిని మనం తెలుసుకోక పూర్వం మన హృదయాలు ఎలా ఉన్నాయో అలా ఉంది. సృష్టికర్తయైన దేవుడిని మనం తెలుసుకోక పూర్వం మన హృదయాలు ఈ కోడిగుడ్డు పెంకువలె గట్టిగా ఉన్నాయి. సృష్టికర్తయైన దేవుడిని మనం తెలుసుకోక పూర్వం మనం చెడ్డ ఆత్మ మాట వింటాము గాని సృష్టికర్తయైన దేవుడి మాటను వినము. సృష్టికర్తయైన దేవుడిని మనం తెలుసుకోక పూర్వం, సృష్టికర్తయైన దేవుడు చేయమన్నదాన్ని మనం చేయము.

సృష్టికర్తయైన దేవుడిని మనం తెలుసుకోక పూర్వం, సృష్టికర్తయైన దేవుడు మనల్ని ఎంతగా ప్రేమిస్తున్నాడో, మనల్ని రక్షించటానికి ఆయన ఏమి చేశాడో మనకు తెలియదు. సృష్టికర్తయైన దేవుడిని మనం తెలుసుకోక పూర్వం, మనం చీకటిలో తప్పిపోయి ఉన్నాము.

## యేసు రక్తబలి మనల్ని రక్షిస్తుంది

మన ప్రతి ఒక్కరి కోసం సృష్టికర్తయైన దేవుడు చేసిన దానిని ఈ గుడ్డు గుర్తు చేస్తుంది. (ఉడకబెట్టిన, గట్టి పెంకుగల ఆ గుడ్డును వలవటం ప్రారంభించండి.)

సృష్టికర్తయైన దేవునికి, మనుషులకు వ్యతిరేకంగా మనం ఆలోచించినట్టి, మాట్లాడినట్టి, చేసినట్టి చెడ్డ పనులన్నిటినుండి యేసులో సృష్టికర్తయైన దేవుడు మనల్ని రక్షిస్తాడని వివరించండి. నేను ఈ గుడ్డు మీద రాసిన చెడ్డ పనులన్నిటినీ తీసివేసినట్లుగానే, సృష్టికర్తయైన దేవునికి, మనుషులకు వ్యతిరేకంగా మనం ఆలోచించినట్టి, మాట్లాడినట్టి, చేసినట్టి చెడ్డపనులన్నిటిని యేసు తీసివేస్తాడు.

సృష్టికర్తయైన దేవుడు ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా మనల్ని రక్షించటానికి ఒక బుల్లి బాబులాగా వచ్చాడు. ఆయన పేరు యేసు. సృష్టికర్తయైన దేవుని గురించి ప్రజలకు చెబుతూ, ఆయన వారిని ఎంతగా ప్రేమిస్తున్నదీ, ఆయన వారిని ఎలా జీవించమంటున్నదీ తెలియజేస్తూ, యేసు తన జీవితాన్ని ఇక్కడ భూమిమీద గడిపాడు. కాని యేసు మనకోసం జీవించడం మాత్రమే కాదు, ఆయన మనకోసం చనిపోయాడు కూడా. మనమందరం చెడ్డవాటిని మాట్లాడతాము, ఆలోచిస్తాము, చేస్తాము గనుక యేసు మన కొరకు చనిపోయాడు.

యేసు సిలువపై మరణించినప్పుడు, ఆయన మన చెడ్డపనులన్నిటినీ తీసివేశాడు. సృష్టికర్తయైన దేవునికి, మనుషులకు వ్యతిరేకంగా చేసినట్టి చెడ్డ ఆలోచనలు, మాటలు, పనులకు మనకు రావలసిన శిక్షను ఆయన భరించాడు. ఆయన చనిపోయి అలాగే ఉండిపోలేదు. 3 రోజుల తర్వాత ఆయన తిరిగి లేచాడు. ఇప్పుడు ఆయన పరలోకంలో జీవిస్తున్నాడు. హల్లెలూయా!

**ఇప్పుడు గుడ్డు ఏవిధంగా ఉంది? ఎలా అనిపిస్తుంది?**
శుభ్రంగా, మృదువుగా ఉంది. యేసు ఎవరో, ఆయన ఏమి చేశాడో యేసులో మనం నమ్మి, ఆయన రక్తబలి వలన కలిగిన ఉచిత బహుమతిని పొందుకున్నప్పుడు, మన హృదయాలకు అదే జరుగుతుంది.

# పాఠం 15

## బైబిలు కంఠస్థ వాక్యం ఆట

***యేసు రక్తబలి మనల్ని రక్షిస్తుంది అని బోధించే బైబిలు వాక్యాన్ని ఉపయోగించండి***


**యోహాను 3:16** *'దేవుడు ఈ ప్రపంచ ప్రజల్ని ఎంతగానో ప్రేమించాడు. తన ఒక్కగానొక్క కుమారుణ్ణి (యేసును) ఈ ప్రపంచంలోకి పంపాడు. ఆయన్ని నమ్మిన వాళ్ళెవ్వరూ నాశనం కాకూడదని, వాళ్ళు అనంత జీవితం పొందాలనీ ఆయన ఉద్దేశ్యం.'*

**నన్ను అనుసరించండి:** బైబిలు కంఠస్థ వాక్యాన్ని చెబుతూ అభినయాల్ని చేయండి. పిల్లలు చెప్పటం, అభినయించటం నేర్చుకున్న తర్వాత, మీతో కలిసి చెబుతూ అభినయించమనండి. మీతో ప్రమేయం లేకుండా ఆ బైబిలు కంఠస్థ వాక్యాన్ని చెప్పి, అభినయించడం వచ్చే వరకూ పిల్లలను పునరుక్తం చేయమని చెప్పండి. ఔను, దేవుడు <అభినయం: చేతులు అడ్డంగా ఛాతిమీద> ఈ లోకాన్ని <అభినయం: వలయం> ఎంతగానో ప్రేమించాడు. <అభినయం: ఇచ్చే చేతులు> తన ఒక్కగానొక్క కుమారుణ్ని (యేసును) ఈ లోకంలోకి పంపాడు. <అభినయం: యేసు  ఒక వేలుని పైకి చూపించండి> ఆయన్ని <అభినయం: చేతులు గుండ్రంగా చూపించండి. నమ్మిన వాళ్ళెవ్వరూ <అభినయం: మెదడు, గుండెలను చూపించండి> నాశనం కాకూడదని, <అభినయం: కళ్లు గుండ్రంగా తిప్పండి> వాళ్ళు అనంత జీవితం పొందాలనీ ఆయన ఉద్దేశం. <అభినయం: గుండ్రంగా చేతి కదలికలతో పైకి పెరుగుతున్నట్లు చూపించండి>.

## వాస్తవిక అన్వయింపు

***యేసు రక్తబలి మనల్ని రక్షిస్తుంది అని బోధించే వాస్తవిక అన్వయింపును ఉపయోగించండి***

సృష్టికర్తయైన దేవుడు మనల్ని ప్రేమిస్తున్నాడు అనీ, మనం సృష్టికర్తయైన దేవునికి, మనుషులకు వ్యతిరేకంగా ఆలోచించే, మాట్లాడే, చేసే చెడ్డ పనులన్నిటినుండి యేసులో మనల్ని రక్షించాడు అనీ తెలుసుకోవడం అంటే, మనం ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా జీవించగలమని దాని అర్థం. యేసు మనల్ని రక్షించాడు అంటే, మనం ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా క్షమించబడ్డామని అర్థం. యేసు మనల్ని రక్షించాడు అంటే, సృష్టికర్తయైన దేవుని దృష్టిలో మనం ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా పవిత్రపరచబడినవారమని అర్థం. యేసు మనల్ని రక్షించాడు అంటే, మనం ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా సృష్టికర్తయైన దేవుని బిడ్డలమని అర్థం. హల్లెలూయా!




యేసు రక్తబలి మనల్ని రక్షిస్తుంది

**ప్రార్థన:** సృష్టికర్తవైన దేవా! నీవు నన్ను ప్రేమిస్తున్నందుకు కృతజ్ఞతలు. నేను సృష్టికర్తయైన దేవునికి, ఇతరులకు వ్యతిరేకంగా ఏదైనా మాట్లాడినా, ఆలోచించినా, చేసినా కూడా నీవు నన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా ప్రేమిస్తావు. నీవు వచ్చి, నేను సృష్టికర్త అయిన దేవునికి, ప్రజలకు వ్యతిరేకంగా ఆలోచించే, మాట్లాడే, చేసే ప్రతి చెడ్డపనినుండి నన్ను రక్షించినందుకు నీకు కృతజ్ఞతలు.

సృష్టికర్తవైన దేవా! నీవు ఎవరో, నా కోసం నీవు ఏమేమి చేశావో, ప్రతిరోజు ఇంకా, మరింతగా తెలుసుకునేటట్లు సహాయంచేయి. నిన్ను నమ్మి, నీ యందు విశ్వాసముంచేటట్లుగా నాకు సహాయంచేయి. నీవు ఎవరో, నా కోసం నీవు ఏమేమి చేశావో ఇతరులకు చెప్పడానికి నాకు సహాయంచేయి. యేసు నామంలో ప్రార్థిస్తున్నాము. ఆమేన్!

# పాఠం 16


## ఒక్క బోధనాంశం

***యేసు నన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించాడు!***

## బైబిలు కథ

యేసు నన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించాడు!

***యేసు నన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించాడు అని బోధించే కథను ఉపయోగించండి!***

**శుభవార్త కథాపుస్తకం ఆరు.** 36-40 పేజీలు. *యేసు జీవిస్తున్నాడు.*

**ఉపకరణాలు:** చిత్రాన్ని గీయటానికి నల్లబల్ల, సుద్దముక్క, లేదా చిత్రాన్ని గీయటానికి మన్ను, కర్రపుల్ల, లేదా చిత్రాన్ని గీయటానికి కాగితం, పెన్సిలు. పిల్లలకు ఒక గట్టి అట్ట లేదా గట్టి కాగితం, పెన్సిలు, తుడిపే రబ్బరు అవసరం.


చిత్రిస్తూ కథను చెప్పండి. ప్రతి పేజీ చదివిన తర్వాత పిల్లల్ని ఒక ప్రశ్న అడగండి.

1, 2, 3 కథను ప్రారంభించండి...



చాలా ఏళ్లు గడిచాయి. ఒక మనిషిని నేను చూస్తున్నాను. అతని పేరు యోహాను.

యోహాను ఇలా అనటం నేను వింటున్నాను, 'యేసును పైన ఆకాశంలో నేను చూస్తున్నాను. ఆయన కళ్లు అగ్నిలా ఉన్నాయి!'



ఒక తెల్లటి గుర్రం మీద యేసు వస్తూ ఉండటం నేను చూస్తున్నాను. ఆయన పేరు దేవుని వాక్యం. యేసు అంగీమీద ఈ మాటలు నేను చూస్తున్నాను, రాజుల రాజు, ప్రభువుల ప్రభువు! అన్ని గోత్రాల ప్రజలు యేసుకు పాడటం నేను చూస్తున్నాను. అన్ని ఆత్మలు యేసుకు పాడటం నేను చూస్తున్నాను. ప్రతి ఒక్కటీ యేసుకు పాడటం నేను చూస్తున్నాను.

సృష్టికర్తయైన దేవుడు ఇలా అనటం నేను వింటున్నాను, 'నా ప్రజలు ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షింపబడ్డారు. చావు లేదు. కన్నీళ్లు లేవు. దిగులు లేదు. నొప్పి లేదు. నేను ప్రతి ఒక్కదాన్నీ కొత్తదిగా చేసి ఉన్నాను.'




యేసు ఇలా అనటం నేను వింటున్నాను, 'చూడండి, నేను త్వరలో తిరిగి వస్తున్నాను. నేను ఎల్లప్పుడు ఉండేవాణ్ణి. నేను యేసును. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. నేను మిమ్మల్ని ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించాను.'

**కథను చిత్రించమని పిల్లల్ని అడగండి.**

# పాఠం 16

యేసు నన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించాడు!



**పిల్లలు కథను తిరిగి చెప్పడం:** 1, 2 మరియు 1, 2 మరియు 1, 2 మరియు 1, 2 మరియు 1, 2 మరియు 1, 2… అనే పద్ధతిలో పిల్లలకు సంఖ్యలను ఇవ్వండి. ఒకటి సంఖ్య వచ్చిన పిల్లవాడు రెండు సంఖ్య వచ్చిన పిల్లవాడితో జంటకట్టాలి. 1 సంఖ్య వచ్చిన పిల్లవాడు 2 సంఖ్య వచ్చిన పిల్లవాడితో జంటకట్టాలి. 1 సంఖ్య వచ్చిన ప్రతి ఒక్కరూ తమ జంట అయిన 2 సంఖ్య వచ్చిన వారికి కథను తిరిగి చెప్పాలి. వారు చెప్పటం పూర్తిచేసిన తర్వాత, 2 సంఖ్య వచ్చిన ప్రతి ఒక్కరూ తమ జంట అయిన 1 సంఖ్యగల వారికి కథను తిరిగి చెప్పాలి. ప్రతి ఒక్కరూ చెప్పటం పూర్తి చేసిన తర్వాత, పిల్లలందరూ మళ్లీ ఒకే గుంపుగా కూడుకోవాలి.

## అభినయ పాట

***యేసు నన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించాడు అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***

గీతం గీతం జయ జయ గీతం - చేయి తట్టి పాడెదము
యేసు రాజు లేచెను హల్లెలూయ - జయమార్భటించెదము

చూడు సమాధిని మూసిన రాయి దొఱలుచు పరుగిడెను
అందు వేసిన ముద్ర కావలి నిల్చునే దైవ సుతుని ముందు
ఆ ---- గీతం గీతం జయ జయ గీతం - చేయి తట్టి పాడెదము
యేసు రాజు లేచెను హల్లెలూయ - జయమార్భటించెదము.

## లక్ష్యపాఠం

***యేసు నన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించాడు అని బోధించే బైబిలు లక్ష్యపాఠాన్ని ఉపయోగించండి!***

**ఉపకరణాలు:** పలక, ఎర్ర సుద్దముక్క (ఎర్ర సుద్దముక్క దొరకనట్లయితే తెల్ల సుద్దముక్క).

ఈ పలక మన హృదయాలలో ఉన్న చీకటివంటిది, మనం ఎప్పుడైనా సృష్టికర్తయైన దేవునికి, ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినట్టి, ఆలోచించినట్టి, లేదా చేసినట్టి చెడ్డపనులన్నిటి వంటిది అని వివరించండి.

ఇప్పుడు గమనించండి. సుద్దముక్కతో పలక అంతా రంగు పులమండి.

ఇది యేసు రక్తబలి వంటిది అని వివరించండి. యేసు రక్తం చెడ్డపనులన్నింటినీ కప్పివేస్తుంది. యేసు చేసిన దానిని ఎవ్వరూ చెరిపివేయలేరు. ఆయన దాన్ని చేశాడు గనుక మీరు ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా కప్పివేయబడ్డారు. ఆయన ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా మనల్ని రక్షించాడు, ఎందుకంటే, యేసు ఒక్కడే ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా జీవిస్తున్నవాడు.

# పాఠం 16

## బైబిలు కంఠస్థ వాక్యం ఆట

***యేసు నన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించాడు అని బోధించే బైబిలు వాక్యాన్ని ఉపయోగించండి!***

సృష్టికర్తయైన దేవునికే మరొక పేరు ప్రభువు అని వివరించండి.

**ప్రకటన 1:18** *'నేను చిరకాలం జీవించేవాణ్ణి. ఒకప్పుడు నేను మరణించి ఉంటిని. కాని యిక శాశ్వతంగా జీవించి ఉంటాను. మరణంపై నాకు అధికారం ఉంది. మృత్యులోకపు తాళంచెవులు నా దగ్గర ఉన్నాయి.'*

**జ్ఞాపకశక్తి పోటీ:** పిల్లల్ని మూడు వరసలలో నిలబడమని చెప్పండి. ప్రతిమూడు వరుసలలో, అతి తక్కువ ఎత్తుగల పిల్లవాడిని మొదట, అతి పొడవైన పిల్లవాడిని చివరన నిలబెట్టండి.

1వ వరుసలో ఉన్న మొదటి పిల్లవాడి చెవిలో నెమ్మదిగా 'నేను చిరకాలం జీవించేవాణ్ణి' అని చెప్పండి. అతనిని వెనకకు తిరిగి తన వరసలోనే ఉన్న తర్వాత పిల్లవానికి నెమ్మదిగా చెప్పమనండి. ఆ పిల్లవాడు విని, అతని తర్వాత పిల్లవానికి ఆ పదాలను చెప్పమనండి. ఆ పదాలు ఆ వరసలోని చివరి పిల్లవాడు వినే వరకూ దీనిని కొనసాగించండి.

2వ వరుసలో ఉన్న మొదటి పిల్లవాడి చెవిలో నెమ్మదిగా 'ఒకప్పుడు నేను మరణించి ఉంటిని. కాని యిక శాశ్వతంగా జీవించి ఉంటాను' అని చెప్పండి. అతనిని వెనకకు తిరిగి తన వరసలోనే ఉన్న తర్వాత పిల్లవానికి నెమ్మదిగా చెప్పమనండి. ఆ పిల్లవాడు విని, అతని తర్వాత పిల్లవానికి ఆ పదాలను చెప్పమనండి. ఆ పదాలు ఆ వరసలోని చివరి పిల్లవాడు వినే వరకూ దీనిని కొనసాగించండి.

3వ వరసలో ఉన్న మొదటి పిల్లవాడి చెవిలో నెమ్మదిగా 'మరణంపై నాకు అధికారం ఉంది. మృత్యులోకపు తాళంచెవులు నా దగ్గర ఉన్నాయి' అని చెప్పండి. అతనిని వెనకకు తిరిగి తన వరసలోనే ఉన్న తర్వాత పిల్లవానికి నెమ్మదిగా చెప్పమనండి. ఆ పిల్లవాడు విని, అతని తర్వాత పిల్లవానికి ఆ పదాలను చెప్పమనండి. ఆ పదాలు ఆ వరసలోని చివరి పిల్లవాడు వినే వరకూ దీనిని కొనసాగించండి.

యేసు నన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించాడు!

1వ వరసలోని ఆఖరి పిల్లవాడు ఆ వరుస ముందుకు వచ్చి, అతను వినిన పదాలను పెద్ద స్వరంతో, గట్టిగా చెప్పమని చెప్పండి. 1వ వరసలోని పిల్లల్ని ఇవి సరైనవేనా? అని అడగండి. ఔను అన్నట్లయితే ఆ జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి. ఆ పదాలు భిన్నంగా ఉన్నట్లయితే, ఆ జట్టుకు పాయింటు ఇవ్వవద్దు. పిల్లలందరికీ సరైన పదాలను చెప్పండి.

2వ వరసలోని ఆఖరి పిల్లవాడు ఆ వరుస ముందుకు వచ్చి, అతను వినిన పదాలను పెద్ద స్వరంతో, గట్టిగా చెప్పమని చెప్పండి. 2 వ వరసలోని పిల్లల్ని ఇవి సరైనవేనా? అని అడగండి. ఔను అన్నట్లయితే ఆ జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి. ఆ పదాలు భిన్నంగా ఉన్నట్లయితే, ఆ జట్టుకు పాయింటు ఇవ్వవద్దు. పిల్లలందరికీ సరైన పదాలను చెప్పండి.

3వ వరసలోని ఆఖరి పిల్లవాడు ఆ వరుస ముందుకు వచ్చి, అతను వినిన పదాలను పెద్ద స్వరంతో, గట్టిగా చెప్పమని చెప్పండి. 3 వ వరసలోని పిల్లల్ని ఇవి సరైనవేనా? అని అడగండి. ఔను అన్నట్లయితే ఆ జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి. ఆ పదాలు భిన్నంగా ఉన్నట్లయితే, ఆ జట్టుకు పాయింటు ఇవ్వవద్దు. పిల్లలందరికీ సరైన పదాలను చెప్పండి.

# పాఠం 16

1వ వరుసలో ఉన్న పిల్లలందరినీ కలిసి 'నేను చిరకాలం జీవించేవాణ్ణి' అని చెప్పమనండి.

2వ వరుసలో ఉన్న పిల్లలందరినీ కలిసి 'ఒకప్పుడు నేను మరణించి ఉంటిని. కాని యిక శాశ్వతంగా జీవించి ఉంటాను' అని చెప్పమనండి.

3వ వరుసలో ఉన్న పిల్లలందరినీ కలిసి 'మరణంపై నాకు అధికారం ఉంది. మృత్యులోకపు తాళంచెవులు నా దగ్గర ఉన్నాయి' అని చెప్పమనండి.

యేసు నన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించాడు!

## వాస్తవిక అన్వయింపు


***యేసు నన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించాడు అని బోధించే వాస్తవిక అన్వయింపును ఉపయోగించండి!***

యేసు ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా జీవిస్తున్నాడు అని అంటే, నేడు మనం ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించబడ్డామని దాని అర్థం. యేసు త్వరలో రాబోతున్నాడనీ, మనం ఆయనతో కూడా ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా జీవిస్తాం అనీ తెలుసుకోవటంవల్ల మనం జీవించగలం. యేసు ప్రతిదాన్నీ కొత్తదిగా చేశాడు. మరణం లేదు. కన్నీరు లేదు. విచారం లేదు. బాధ లేదు. హల్లెలూయా!

**ప్రార్థన:** పిల్లలలో ఒకరిని ప్రార్థించమని అడగండి.

**బహుమతి:** శుభవార్త కథాపుస్తకం ఆరును ప్రతి పిల్లవానికి వారి సొంత ప్రతిని ఇవ్వండి. వారి శుభవార్త కథాపుస్తకం ఆరు  ప్రతిని చదవటానికి ప్రతిపిల్లవానికి సహాయపడండి.

# పాఠ ప్రణాళిక



బైబిలులోని కథలనుండి మీ సొంత పాఠాలను తయారు చేసుకోండి.

మీకు పిల్లలతో ఉండే సమయాన్ని బట్టి, వారి అభివృద్ధి స్థాయిని బట్టి, మీరు  ప్రతి పాఠంలో ఎంత చేర్చగలరు అనేది ఆధారపడి ఉంటుంది. ప్రతి పాఠంలో కనీసం శుభవార్త కథాపుస్తకంలోని ఒక కథ, అభినయపాట, వాస్తవిక అన్వయింపు ఉండాలి, అవన్నీ మీరు ఎంచుకున్న ఒక్క బోధనాంశాన్ని బోధించేవిగానూ ఉండాలి.

**1వ మెట్టు:** మీరు ఏ పిల్లలకు బోధించబోతున్నారో వారికోసం ప్రార్థించండి. దేవుని దగ్గరనుండి పొందుకోడానికి వారి హృదయాలను, మీ హృదయాలను దేవుడు సిద్ధపరచాలని ప్రార్థించండి. ప్రతి పాఠానికి ఏ బైబిలు కథను ఉపయోగించాలో దేవుని నడిపింపు కోసం ప్రార్థించండి.

**2వ మెట్టు:** బైబిలు కథను గుర్తుంచుకోడానికి అవసరమైనన్ని సార్లు చదవండి.

**3వ మెట్టు:** కథను తిరిగి చెప్పటాన్ని పిల్లలు సంతోషించేటట్లుగా, సులభంగానూ, సరదాగానూ ఉండేటట్లు అభ్యసించండి.

**4వ మెట్టు:** మీరు ఎంపిక చేసుకున్న బైబిలు కథనుబట్టి, మీరు బోధించబోయే ఒక్క బోధనాంశం ఏదో నిర్ణయించుకోండి.

**5వ మెట్టు:** మీరు ఏ విధంగా కథను చెప్పి పిల్లల్ని కథలో నిమగ్నుల్ని చేయగలరో ఆలోచించి ఉంచుకోండి. ఉదాహరణ: ఒక నాటకంలాగా అభినయిస్తూ కథను చెప్పడం, లేదా చిత్రిస్తూ కథను చెప్పడం, లేదా పిల్లల్ని కథను నాటకంగా ప్రదర్శించమనడం, లేదా పిల్లల్ని ధ్వనులలో నిమగ్నుల్ని చేయడం, లేదా కథలోని పదాలను పునరుక్తం చేయించడం ద్వారా.


6వ మెట్టు: కథకు సంబంధించి ఒక్క బోధనాంశాన్ని బోధించే ఒక అభినయ పాటను చేర్చండి. ఆ బోధనాంశాన్ని బోధించే ఒక అభినయ పాట మీకు తెలియకపోతే, తేలిక పదాలను, అభినయాలను ఉపయోగించి ఒక పాట రాసి, బాగా తెలిసిన ఒక రాగంతో లయను కలపండి.

**7వ మెట్టు:** నేటి మన జీవితానికి, ఈ ఒక్క బోధనాంశం తెలిసి ఉండటం ఎలా వర్తిస్తుందో ఆలోచించి ఉంచుకోండి.

**8వ మెట్టు:** మీకు తగినంత సమయం ఉంటే, ఈ మార్గదర్శక పుస్తకంలో చూపించిన వాటిలో ఏదో ఒక విధానాన్ని, లేదా మీకు తెలిసిన ఒక విధానాన్ని ఉపయోగించి, ఒక లక్ష్యపాఠాన్నిగానీ మరియు/ ఒక బైబిలు కంఠస్థ వాక్యం ఆటనుగానీ చేర్చండి.

**9వ మెట్టు:** పాఠాన్ని పూర్తి చేసి, పిల్లల హృదయాలలోను, మీ హృదయంలోనూ దేవుడ్ని పని చేయనీయండి. అన్నిటికంటే ముఖ్యంగా పిల్లలతో మీ సమయాన్ని మీకు, పిల్లలకు సరదాగా ఉండేటట్లు చూసుకోండి.

# ప్రార్థన





**ఎఫెసీ 3:16-19** ‘ఆయన తన అనంతమైన మహిమతో పరిశుద్ధాత్మ ద్వారా శక్తినిచ్చి ఆత్మీయంగా బలపరచాలని వేడుకొంటున్నాను. అప్పుడు క్రీస్తు మీలో విశ్వాసం ఉండటం వల్ల మీ హృదయాల్లో నివసిస్తాడు. మీ వేర్లు ప్రేమలో నాటుక పోయేటట్లు చేయమనీ, మీ పునాదులు ప్రేమలో ఉండేటట్లు చేయమనీ ప్రార్థిస్తున్నాను. అప్పుడు మీరు పవిత్రులతో సహా క్రీస్తు ప్రేమ ఎంత అనంతమైనదో, ఎంత లోతైనదో అర్థం చేసుకోగలుగుతారు. జ్ఞానాన్ని మించిన క్రీస్తు ప్రేమను మీరు తెలుసుకోవాలని దేవునిలో ఉన్న పరిపూర్ణత మీలో కలగాలని నా ప్రార్థన.’

